సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..
ఆళ్లపల్లి, దుమ్ముగూడెం, మణుగూరు టౌన్, అశ్వారావుపేట రూరల్, కొత్తగూడెం క్రైమ్, ఇల్లందు రూరల్,,బూర్గంపాడు...
నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 17, ఫిబ్రవరి 2025 8 పేజీలు

- నిబంధనలకు విరుద్ధంగా మద్యం దోపిడీ..
- మద్యం కల్తీతోను దండుకుంటున్న వైనం..
- చెవిటోని ముందు శంఖం ఊదిన రీతిలో ఎక్సైజ్ అధికారుల తీరు..
- మద్యానికి బానిస అవుతున్న యువత
- ఉన్నతాధికారులు దృష్టిసారించాలని ప్రజలు వేడుకోలు

## రాష్ట్రం మొత్తం ఒక రూల్..
# టేకులపల్లికి మరో రూల్...



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మద్యం మాఫియాతో కోట్లు దండుకోవడం రుచిమరిగిన టేకులపల్లి సిండి(కేటు)గాళ్ళు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కొత్త నిబంధనలను ఏర్పరుచుకున్నారు..వారి ఇష్టానుసారంగా దుకాణాలు తెరవడం మూయడం ఉదయం ఆరు గంటల నుండే బెల్టు దుకాణాలకు అమ్మే సిండికేట్ షాప్ తెరిచి సరఫరా చేయడం.సిండికేట్ దుకాణంలో తెల్లవారుజాము నుండే మద్యం కల్తీ చేయడం చెప్పుకుంటూ పోతే వారి ఆగడాలు అన్ని ఇన్ని కావు..గడిచిన మూడు నాలుగు సంవత్సరాల క్రితం వరకు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు మద్యం వ్యాపారంలోకి అడుగుపెట్టి ఏకంగా కోట్లు గడించారంటే అర్థం చేసుకోవచ్చు..వీరి దోపిడీకి అడ్డు పడకుండా ఉండేందుకు ఎవరు అధికారంలో ఉంటే వారి పంచన చేరడం వారికి వెన్నతో పెట్టిన విద్య అధికార బలంతో ప్రశ్నించే వారే లేకుండా చేసుకోవడం ఒకరిద్దరు మొత్తుకున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి ముందుగానే సమాచారం అందించి తూ తూ మంత్రంగా షాపులు తనికీ చేసి క్లీన్ చీట్ సర్టిఫికెట్ ఇచ్చివెళ్తారు.. మద్యం ప్రియులకు పరిపాటిగా మారిపోయి ఎదురుగా లైసెన్స్ షాప్ తెరిచి ఉన్నా ..బెల్టు దుకాణాలకే వెళ్తారు. మద్యం దుకాణాల చుట్టుపక్కల 20 బెల్టు షాపులు నడుస్తున్నాయంటే మనం అర్థం చేసుకోవచ్చు. ఒక్క టేకులపల్లి మండలంలో సుమారుగా ఐదు వేల వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. మద్యం వ్యాపారులు సిండికేట్గా మారి బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు.

వివరాలు 2లో..

## పెనుబల్లి మండలంలో
# మంచి నీటి కష్టాలు

- పలు గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం
- అధికారుల సమన్వయ లోపంతో నీటి ఇబ్బందులు.
- నీటి సమస్యను పరిష్కరించాలన్న గ్రామాల ప్రజలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : మిషన్ భగీరథ వాటర్ రాకపోవడంతో పెనుబల్లి మండల ప్రజలు నీటికి నాన్న ఇబ్బందులు పడుతున్నారు. పెనుపల్లి మండలంలో చాలావరకు గ్రామాలు మిషన్ భగీరథ నీటి పై ఆధారపడుతున్నాయి. మిషన్ భగీరథ నీటి సరఫరా పై వంగాముత్యాల బంజర్ గ్రామపంచాయతీ మిషన్ భగీరథ అధికారుల నుండి సరైన సమాచారం గ్రామపంచాయతీలకు లేకపోవడంతో తాగు నీటికి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయ లోపంతో తరచూ మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విమర్శలు ప్రజల్లో సర్వత్ర వినిపిస్తున్నాయి.

2లో



## లారీ... బైక్.... ఢీ...

దుగినేపల్లి వద్ద రోడ్డు ప్రమాదం.

ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు.

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని దుగినేపల్లి ప్రధాన రహదారిపై లారీ, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం జరిగింది. ఇద్దరు యువకులు మల్లూరు నుండి మణుగూరు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లుగా సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగపేట మండలం మల్లూరు గ్రామంకు చెందిన వారిగా గుర్తించారు. మృతుడు మాటూరి హనుమంతరావు కొత్త మల్లూరు గ్రామం కు చెందినవాడిగా గుర్తించారు. గాయపడిన వ్యక్తి చర్ల మండలం గీసరెల్లి గ్రామానికి చెందిన మునిగేలా నాగేశ్వరరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తిని మణుగూరు హాస్పిటల్ కి తరలించగా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఆర్జేసి కృష్ణ ఇంటికి ఎం.ఎల్.సి.కవిత





పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఖమ్మం నగరానికి వచ్చిన తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు,ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కృష్ణ కవితకు బొకే అందించి ఘన స్వాగతం పలికారు.అనంతరం కవిత కు సారే అందించారు.ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రం మొత్తం ఒక రూల్.. వేకులపల్లికి మరో రూల్..

మొదటి పేజీ తరువాయి

ప్రతి వీధికి కి 1,2 బెల్టుషాపులు ఉండడంతో మండలంలోని యువకులు మద్యానికి బానిసై చదువులకు దూరమై జీవితాలను పాడు చేసుకుంటున్నారు. మద్యం షాపులకి సమీపంలోనే పోస్ట్ ఆఫీస్లో గత రెండు రోజుల క్రితం దొంగలు కూడా పడ్డారు. నియంత్రిచాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూగుతూ నెలవారీ ముడుపులు అందుకుంటున్నారు. మద్యం వ్యాపారులు తమ ఇష్టానుసారంగా అధిక ధరలకు మద్యం అమ్ముతూ దోపిడీకి పాల్పడుతున్నారు. సామాన్య ప్రజలకు కావలసిన బ్రాండ్ వైన్ షాపుల్లో అమ్మకుండా బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు మాత్రం మద్యం సిండికేట్ల వ్యాపారులతో నెలవారీ ముడుపులు అందిపుచ్చుకుంటూ వారికి పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. మద్యం వ్యాపారులు మాత్రం ఒక బాటిల్ పై రూ 50 లు అదనంగా తీసుకుంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారు. మద్యం వ్యాపారులు అడిగేవారు లేక వారి ఆగడాలు అంతు లేని విధంగా మారాయి.మద్యాన్ని కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న మద్యం మాఫియాను అరికట్టాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యవేక్షించి అధికారులపై మద్యం వ్యాపారులపై గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పెనుబల్లి మండలంలో మంచి నీటి కష్టాలు

మొదటి పేజీ తరువాయి

వేసవి నీటి ఎద్దడిని గుర్తించటంలో అధికారులు విఫలమవుతున్నారని తండావాసులు, బుడగజంగం కాలనీ వాసులు విమర్శిస్తున్నారు. గత 5 రోజుల క్రితం వి.యం.బంజర్ ట్యాంక్ వద్దకు జిల్లా అధికారులు సందర్శించిన సమాచారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ లకు లేదంటున్నారని నీటి కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వి.యం. బంజర్ లో ఇతర గ్రామాల్లోఉన్న నీటి సమస్యను అధికారులకు మొరపెట్టుకోవాలనుకున్నా ప్రజలకు, స్థానిక పెద్దలకు, నాయకులకు కనీసం అవకాశం అధికారులు కల్పించడం లేదని ప్రజలు, స్థానిక పెద్దలు, నాయకులు అంటున్నారు. పెనుబల్లి మండలం లో ఆయా గ్రామాలలో నీటి సమస్యను గుర్తించి పరిష్కరించాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# సైక్లింగ్ చేయడం ఆరోగ్యకరం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** మనిషి దైనందిన జీవితంలో యాంత్రిక జీవితాన్ని ఎక్కువగా గడుపుతున్నారని అలా కాకుండా నిత్యం వ్యాయామం చేస్తూ, సైక్లింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామవరం బైపాస్ రోడ్డు వద్ద నుండి ప్రారంభమైన జిల్లాస్థాయి సైక్లింగ్ కాంపిటీషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకి వాహన కాలుష్యం పెరుగుతుందని వారంలో ఒకరోజు సైక్లింగ్ చేసే విధంగా ప్రణాళికలు చేసుకోవడం వల్ల ఒకరకంగా పర్యావరణాన్ని రక్షించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ

### ఒక విద్యార్థికి గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన గొడవ పోలీస్ స్టేషన్ కు చేరింది. శనివారం రాత్రి సీనియర్, జూనియర్ ఇంటర్ విద్యార్థులు టీవీలో సినిమాలను చూస్తున్న సమయంలో సినిమాల సెలక్షన్ ఛానల్ మార్చే విషయంలో విద్యార్థుల మధ్య వివాదం ఘర్షణకు దారి తీసింది. జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థిలకి మధ్య జరిగిన ఘర్షణలో సీనియర్ విద్యార్థిలు జూనియర్ విద్యార్థి పై దాడి చేయడంతో సదరు జూనియర్ విద్యార్థికి గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం హాస్టల్ సిబ్బంది ఉపాధ్యాయులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థికి చికిత్స అందించారు. ఈ ఘటనపై భాధిత విద్యార్థి ఫిర్యాదుతో ఐదుగురు విద్యార్థులపై విఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతి గ్రామ పంచాయతీకి కోటీ రూపాయలు నిధులు విడుదల చేయాలి

### స్థానిక సంస్థలు ఎన్నికలు జరపకా... కేంద్ర నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటుపాటు

### వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికల జరపాలి

### తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :**ఫిబ్రవరి 16 ఖమ్మం నగరం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలు లేక కేంద్ర నిధులు రాకపోవడం వలన గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది తాగునీటికి కటకట వచ్చింది. మరోపక్క అనేక గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలలో సరైన పోషక పదార్థాలు పిల్లలకి ఇవ్వడం లేదు పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందిపడుతూ ఉంటే బ్యాంకులు అప్పులు కట్టమని ఒత్తిడి తెస్తున్నారు మంత్రులు పాలన గాలికి వదిలివేయడం వలన వర్షాకాలం లో కురిసిన వర్షాలు కు వచ్చిన నీటిని అనేక వాగులు వంకలు మీధ చెక్ డ్యాంలు కట్టి నీటిని నిల్వ చేయక పోవడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయినవి మరో పక్క మిషన్ భగీరథ నీళ్ళు కూడా సక్రమంగా సరఫరా కావడం లేదు ఉమ్మడి రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం సమయం లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు మాత్రమే తెలంగాణ వ్యాప్తంగా ప్రజలను ఆదుకుంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జనాభా దామాషా ప్రకారం ప్రతి వెయ్యి మంది ఉన్న గ్రామానికి ఒక కోటి రూపాయలు ఉదారంగా విడుదల చేయాలని అట్టి నిధులను గ్రామాల్లో అఖిల పక్ష కమిటీలు వేసి ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులను కలసిన దొండపాటి వాసు





### జనగణన,ఎస్సి రిజర్వేషన్ ప్రకటించడం పట్ల హర్షం

**జూలురుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు)శనివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ పెద్దలను మర్యాద పూర్వకంగా కలిసారు.ఎమ్మెల్సీ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య లను దొండపాటి వాసు వారివారి క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన కులగణన హామీని దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిందన్నారు.రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పథకాలు బిసి కులగణన,దళితుల చిరకాల వాంఛా,మూడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వర్గీకరణ సమస్యకు పరిష్కారాన్ని చూపి ఆ సామాజిక వర్గ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న ముఖ్య మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.రైతు భరోసా,భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేషన్ కార్డులు పథకాలను ప్రజలకు అందించిందన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడం ఖాయమని దొండపాటి వాసు విశ్వాసం వ్యక్తంచేసారు.

# జాతీయస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన మాలోతు సింధు




### ఘనంగా సన్మానించిన కూనంనేని సాంబశివరావు

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీలలో భాగంగా ఈనెల 9న జరిగిన 4×100 రిలే అథ్లెటిక్ విభాగంలో జిల్లాకు చెందిన మాలోతు సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా కూనంనేని సాంబశివరావు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారుల్లో ఇమిడి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వెలికితీస్తున్నటువంటి న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ వారిని, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడానికి ప్రోత్సహించిన మాలోత్ సింధు కోచ్ నరేష్, తండ్రి మాలోతు లక్ష్మణ్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ వాసిరెడ్డి నరేష్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ.బాబ్జి,భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహీధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్, రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ సెక్రటరీ నబి,హాకీ కోచ్ ఇమామ్, కోచ్ నాగరాజు,న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 17, ఫిబ్రవరి 2025

# బొగ్గు గని కార్మికుల రక్షణ,సెక్యూరిటీ, సంక్షేమం చూసే బాధ్యత ప్రభుత్వానిదే

**బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి**

**అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్)19వ త్రై వార్షిక జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు**





**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)–** ఈ నెల 12,13 తేదీలలో నాగపూర్‌లో జరిగిన అఖిలభారత కథన్ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఏస్) 19వ త్రై వార్షిక జాతీయ మహాసభల్లో బి.ఎం.ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సురేంద్ర కుమార్ పాండే, బిఎంఎస్, బొగ్గు గనుల శాఖ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి దేశంలోని 10 బొగ్గు సంస్థలు సీఎంపిడిఐఎల్, నైవేలి నుండి 800 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కాగా ఈ మహాసభలలో పలు తీర్మానాలు ఆమోదించినట్లు ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు తెలిపారు.దీనిలో భాగంగా సీఎంపీఎఫ్, పెన్షన్: కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయం ప్రక్షాళన చేయాలని కార్మికులందరికీ ఆన్ లైన్ సేవలు అందించాలని,(సీఎం పి ఎఫ్) కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐచే దర్యాప్తు జరిపి (డిహెచ్ఎఫ్ఎల్) దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో పెట్టుబడి పెట్టిన నాన్ కన్వర్టబుల్ డిభేంచర్స్, రూ 1390.25 కోట్ల ఇన్ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ ఇ-ఫైనాన్షియల్ సర్వీసెస్ లో రూ.727.67 కోట్లు, రిలయన్స్ క్యాపిటల్ లో రూ.150 కోట్లు పెట్టుబడులు, ఆ సంస్థలు దివాలా తీయడం వల్ల తిరిగి చెల్లించలేదని (సీఎం పి ఎఫ్ ఓ) కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అధికారులు సరియైన సమయంలో స్పందించక పోవుట వల్ల బొగ్గు గని కార్మికుల సొమ్ము రాబట్ట లేకపోయారు, కాబట్టి ఈ విషయంపై సీబీఐ చేత దర్యాప్తు చేసి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి కార్మికుల సొమ్ము రాబట్టి అధికారులను శిక్షించాలని తీర్మానించారు.బొగ్గు గనులలో దినదినం పర్మనెంట్ కార్మికులు తగ్గించి ఉత్పత్తి పెంచుతు కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తు కనీస సౌకర్యాలు వేతన సామాజిక భద్రతపై ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని 1990లో సిఐఎల్ 6.5 లక్షల కార్మికులు ఉంటే ప్రస్తుతం 2.07 మాత్రమే కార్మికులు ఉన్నారని 2023-24లో 774 ఎంటి ఉత్పత్తి జరుగుతుందని ప్రతి సంవత్సరం 10% ఎక్కువ ఉత్పత్తి లక్ష్యం నిర్ణయిస్తున్నారన్నారు. యాంత్రీకరణ పేరుతో పర్మనెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ కార్మికులను పెంచడం వలన రాబోయే రోజులలో కార్మికులలో అశాంతి ఏర్పడే అవకాశం ఉందని అందువలన పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికుల నిష్పత్తి సగానికి సగం ఉందని అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ కార్మికులకు లభించే అన్ని సదుపాయాలు హక్కులు కల్పిస్తు కనీస వేతనం బొగ్గు గని కార్మికులకు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ నిర్ణయించాలని అప్పటివరకు కనీస వేతనం అందరికీ హైపవర్ కమిటీ వేతనం చెల్లించి గ్రాడ్యుటి,పెన్షన్, సిఎంపీఎఫ్ ఈఎస్ఐ పియంఇ, సామాజిక, భద్రత కల్పించాలని తీర్మానించారు. దేశవ్యాప్త బొగ్గు గనులలో రక్షణ చర్యలు:- బొగ్గు గనులలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసినారు 2021లో 29, 2022లో 20, 2023లో 29, 2024లో 25 దుర్ఘటనలు జరిగాయి, అంతర్జాతీయ సేఫ్టీ రూల్స్ ప్రకారం మరియు డీజీఎంఎస్ నిబంధనల ప్రకారం బొగ్గు గనులలో పనులు నిర్వహించుట లేదు బి.ఎం.ఎస్ ప్రతినిధుల సమావేశంలో చర్చించిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వం స్పందించి కేంద్ర బొగ్గు గనుల కార్యదర్శి నిర్దేశించిన ప్రకారం జీరో యాక్సిడెంట్ పొటెన్షియల్ తీసుకురావాలని తీర్మానించారు .కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సామాజిక భద్రత కింద గరిష్టంగా ప్రజలకు రూ 4వేలు పెన్షన్ ఇస్తుంది.బొగ్గు గని కార్మికుల కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ కింద రూ.1000 కనీసం చెల్లించుట సోషల్ అండ్ అన్ జస్టిస్ కాబట్టి కనీస పెన్షన్ రూ 10వేలు చెల్లించాలని తీర్మానించారు.పెన్షన్ కు వైద్య సదుపాయాలు, ఎం ప్యానల్ హాస్పిటల్స్ ఎక్కువ పెంచాలని తీర్మానించారు.సమస్యల పరిష్కారానికి అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేయాలని తీర్మానించినారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు ప్రజావాణి



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం కలెక్టరేట్‌లో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేడు గిరిజన దర్బార్



**భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్‌న్యూస్)–** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల పరిధిలోని గుండి కుంటలో కె.వి.ఆర్ ఫంక్షన్‌లో మల్లెలమడుగు గ్రామానికి చెందిన చెందిన ఆవుల రవి సునీత దంపతుల కుమార్తె సోనీప్రియా వెడ్స్ సాయికుమార్ వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను భద్రాచల ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. పట్టణపరిధిలోని రెడ్డి సత్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన అష్టలక్ష్మి కరపత్రాల విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడారు.కూనవరం రోడ్డు జాతీయ రహదారి పక్కనే ఉన్న పాత గుండాల గ్రామంలో శ్రీ అష్టలక్ష్మి యాగం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం దైవ నిర్ణయం అని ఎమ్మెల్యే వెంకటరావు అన్నారు.మార్చి12 నుంచి 23 వరకు జరగనున్న దైవ కార్యక్రమాలు లోక కళ్యాణార్థం చేసే బృహత్తరమైన కార్యక్రమమని మహిళలు కుటుంబాలు తమ పిల్లలతో, బంధు మిత్రుల సమేతంగా వెళ్లి దర్శించుకోవడం ప్రతి ఒక కుటుంబానికి ఆశీర్వాదమని అన్నారు.మహిళల కొరకు సుమంగళి యాగం. కుంకుమార్చన.. విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం, దైవ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియజేశారు. యజ్ఞం జరిగే సమయంలో ఈ కార్యక్రమము నకు రానున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడ నిర్వహించబడడం అది దైవ నిర్ణయం అని అన్నారు.12 రోజులు నిర్వహించ దలచిన అష్టలక్ష్మియజ్ఞానికి విచ్చేసిన ప్రతి కుటుంబము దివించబడాలని ఆయురారోగ్యములతో కుటుంభాలు పిల్ల పాపలతో వర్ధిల్లాలని అష్టలక్ష్మి దైవకృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు శ్రీ పీతాంబరం, రఘునాథ చార్య స్వామి, సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు. నాయకులు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్టలక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణం కోసం రూ 1,లక్ష 50వేలు విరాళం చేసిన కమటం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) :** మండలపరిధిలోని మొండి కుంట గ్రామంలో మార్చి 9వ తారీఖున ప్రతిష్టించబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం మొండికుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కమటం వెంకటేశ్వర్లు, సుగుణమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు, రాజేష్ , నరేష్ సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ 1,లక్ష 50వేలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కమిటీవారు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, గ్రామ పెద్దలు జాలే రామకృష్ణారెడ్డి, తిప్పారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పర్వత నరేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని, యానంబైలు సిపిఐ గ్రామ శాఖల మహాసభలు విజయవంతం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని, యానంబైలు గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖ మహాసభలు.కొంగర అప్పారావు, వడ్డే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగాయి.ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం హాజరై మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాలు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ద్వారా అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. అలాగే రోడ్లు ,మంచినీరు సౌకర్యాలు లేని గ్రామాలకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తామని అన్నారు.మహాసభల సందర్భంగా కిన్నెరసాని గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాల వారు సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. వారికి ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్ర రావు, పార్టీ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిన్నెరసాని గ్రామంలో 17 మందితో, యానంబైలు గ్రామంలో 15 మందితో నూతన కమిటీలు ఎన్నుకొని., కిన్నెరసాని గ్రామ కమిటీ కార్యదర్శిగా ఎస్.కె ఖాసిం ,సహాయ కార్యదర్శిగా శెట్టిపల్లి లక్ష్మణరావు యానంబైలు గ్రామ కమిటీ కార్యదర్శిగా వడ్డే కిరణ్ ,సహాయ కార్యదర్శిగా అల్లె నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, పార్టీ నాయకులు నిమ్మల రాంబాబు, యస్ విజయ్ కుమార్, పెద్దబోయిన సుభద్ర, గుమ్మడి లక్ష్మి,గద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## టెండర్ ప్రకటన

**వైడిఓ కొత్తగూడెం ప్రాజెక్ట్**

టెండర్ నం.. మై కొత్తగూడెం **1/2025-26,** కొత్తగూడెం **16-02-2025** వైడిఓ ప్రాజెక్ట్ ప్రకటించిన టెండర్ కొత్తగూడెం జిల్లాలో ఎంపిక చేసిన గ్రామల పరిధిలో మేము చేయుచున్న ఎస్ఎంసిపి ప్రోగ్రాం నందు గల ఎర్త్ వర్క్ - (మట్టికట్టలు, చెరువు పూడిక తీతలు, ఫారం ఫాంట్స్, చెరువుల మరమ్మతులు కొత్తవి నిర్మాణం తదితర ) పనులు మీషనరితో మరియు స్టోన్ వర్క్ చేయటకు అనుభవం, మిషనరీ గల కాంట్రాక్టర్ల నుండి సిల్ట్ టెండర్ కోరడమైనది. ఇతర వివరములకు వైడిఓ కొత్తగూడెం ప్రాజెక్ట్ ఆఫీసు లక్ష్మీదేవిపల్లి నందు సంప్రదించగలరు. **సెల్ నం : 9515831984** టెండర్ ప్రారంభ తేది : **17-02-2025** టెండర్ ముగింపు తేది - **21-02-2025 మం, 12 గం|| లకు** సీల్డ్ టెండర్ తేరుచు తేదీ.. **24-02-2025 ఉ. 11:30** నిమిషాలకు గమనిక = షరుతులు వర్తిస్తాయి మరియు సీల్డ్ రిజిష్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే స్వీకరించబడుతాయి. వైడిఓ కొత్తగూడెం ప్రాజెక్ట్ లక్ష్మిదేవిపల్లి (గా) (మం) నియర్ ఎంపీఓ ఆఫీస్, గవర్నమెంట్ హై స్కూల్ రోడ్ - పిన్ కోడ్.. 507101

## పట్టణ, మండల పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య







**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పట్టణంలో మండలంలో విషాదంలో మునిగిన పలు కుటుంబాలను ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరామర్శించారు. మొదటగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన గన్షామ్ లాహుటి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతిని ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం హరి హర క్షేత్ర ఆలయ డైరెక్టర్ పొందిలి విజయ వదిన చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంతో ఉండాలని అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. తదనంతరం పట్టణ కూరగాయల వ్యాపారి భాస్కర్ కుమారుడు చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు వసంత్ మేనత్త ఆవునూరు ఈశ్వరమ్మ చనిపోవడంతో విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్పునిచ్చారు. సానుభూతిని సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వెంట పట్టణ పార్టీ నాయకులు బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, పింగళి నరేష్ నాయుడు, సిహెచ్ శంకర్, వసంత కుమార్, పెండల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్వేలో నమోదు కాని వారు తమ పేర్లను నమోదు చేసుకోండి

### ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ ప్రభుత్వము గతములో నిర్వహించిన సామాజిక–ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో నమోదు కాని కుటుంబాలకు 16.02.2025 నుండి అనగా నేటి నుండి 28.02.2025 వరకు నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం మరొకసారి అవకాశం కల్పించారని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకొనుటకు ప్రజలు కుటుంబ పెద్ద ఎవరైనా ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్ 040–21111111 ద్వారా ఉ.9.00 గం. ల నుండి సా.05.00 గం.ల లోపు కాల్ చేసి నమోదు చేసుకొనుటకు అవకాశం కలదని తెలిపారు.నమోదు చేసుకున్న వారి రిక్వెస్ట్ ను వారి నివాస ఏరియా వెరిఫైయింగ్ ఆఫీసర్ ఫార్వర్డ్ ద్వారా చేయబడుతుందని అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దకు వెళ్లి కూడా నమోదు చేసుకోడానికి అవకాశం కల్పించబడినదని పేర్కొన్నారు.ప్రజలు ఈ క్రింద తెలిపిన వెబ్ సైట్ నుండి సర్వే ఫారమును డౌన్లోడ్ చేసుకొని,ఫారమును నింపి మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద కూడా నమోదు చేసుకోడానికి అవకాశం కల్పించబడినదని తెలిపారు.పట్టణం లోని ప్రజలందరు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా ఆయన కోరారు.

## ఘనంగా గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్డు, పళ్ళు పంపిణి

### అనాధ శరణాలయం, వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు, బ్రెడ్డు, పళ్ళు పంపిణి





**పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్) –** పాల్వంచలో నెహ్రూనగర్‌లోని నారాయణ పాఠశాలలో ఆదివారం నారాయణ పాఠశాలల తెలంగాణ జిఎంఏ. గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం పాఠశాలలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కలసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహరావు మాట్లాడుతూ తమందరికి ఆదర్శంగా ఉంటూ, మార్గదర్శిగా ముందుకు నడిపిస్తున్న జి.ఎం గోపాల్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జోన్ ఏజిఎం రాంకీ ఆధ్వర్యంలో మానవ సేవే మాధవ సేవగా రోగులు, వృద్దులు పిల్లలకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, బ్రేడ్ పంపిణి చేశామని, కొత్తగూడెం శ్రీసత్యసాయి అనాథ, వృద్ధాశ్రమంలో వారికి వృద్దులు, అనాథ పిల్లకు భోజనాలు ఏర్పాటుచేసి బ్రెడ్డు, పళ్ళు పంపిణి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఎజిఎం రాంకీ మాట్లాడుతూ తమ అందరి ఆత్మబంధువు, అజాత శత్రువు, విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న జి.ఎం గోపాల్ రెడ్డి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యం, నిండు నూరేళ్లు దీర్ఘాయుస్సు కోసం ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ, 10వ తరగతి ఇంచార్జి మల్లేష్, అనూష, రహీమా, కళ్యాణి, శైలజ, శ్రీలత, ఉషా,అఫ్రీన్, నాగరాణి, నిఖిల, కావ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి ఫలించిన వేల







### కోటి వృక్షోత్సవంలో నాటిన మొక్కకు ప్రతిఫలం

### బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఇంటిముందు నాటిన మొక్కకు ఫలాలు

### కెసిఆర్‌ని యాది చేసుకుని సంబుర పడుతున్న గ్రామస్తులు

**చంద్రుగొండ,సూర్య(మేజర్‌న్యూస్)–** నాడు కెసిఆర్ కలలుగన్న హరితహారం కార్యక్రమం నేడు గ్రామాల్లో వాటి ప్రతిఫలం కనిపిస్తున్నాయి. కెసిఆర్ జన్మదినాన్ని పునస్కరించుకొని 2021 ఫిబ్రవరి 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి వృక్షార్చన పేరిట గంట వ్యవధిలోనే కోటి మొక్కలు నాటి రాష్ట్రాన్ని ఆకుపచ్చని వనం చేసిన సంగతి తెలిసిందే.. అందులో భాగంగా ఆనాడు చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సత్తి నాగేశ్వరరావు తన ఇంటి ఆవరణలో మూడు పనస మొక్కలను నాటారు. సరిగ్గా నాలుగు సంవత్సరాల పూర్తిచేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఒక పనస చెట్టుకు సుమారు 150 పనసకాయలు కాయడంతో గ్రామస్తులందరూ ఆశ్చర్యానికి లోనవడంతోపాటు కేసీఆర్ ను మరోసారి యాది చేసుకొని ఆరోజు నాటించడం ద్వారా ఈరోజు ఫలాలను అందుకుంటున్నామని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు సత్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు మేరకు 2021 ఫిబ్రవరి 17వ తేదీన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఆనాడు పనస మొక్కను నాటడం జరిగిందన్నారు. సరిగ్గా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో అలాగే కెసిఆర్ నేడు జరుపుకోబోయే జన్మదినం రోజున ఆ చెట్టుకు సుమారు 150 పనసకాయల కాయడం తమకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఏదైనా ఒక వ్యక్తి సంకల్పంతో పనిచేస్తే అది కార్యాచరణలోకి రావడానికి సమయం పడుతుందని దానికి ఉదాహరణ నేటి హరితహారం కార్యక్రమం అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశంలో నాడు స్థాపించిన హరితహారం నేడు అన్ని గ్రామాల్లో కూడా ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా కెసిఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడంతో పాటు గ్రామస్తులందరూ కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్)–** మధ్యాహ్న భోజన పథకం అమలు, విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించ బడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాఠశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ, ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు– అమలు విధానాలు– పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు, బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్, ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.బొల్లోరుగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. దివంగతులైన ఉపాధ్యాయులు బ్రహ్మచారి ,రాజుతెలుగు పండిట్ లు ఇందిరా సైన్స్ టీచర్ పి ఈ టీ మురళి లకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, నాగేశ్వరరావు, సుధాకర్, పద్మలత, జే.వి.ఆర్, శ్రీనివాస్, వి.టి ఆర్ , కూర్మేశ్వర్ రావు, సీతారామలక్ష్మి,శారద, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఎస్ఎస్‌సి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**పాల్వంచ, సూర్య(మేజర్‌న్యూస్)–** పట్టణంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో సేవలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర కన్వీనర్,టిఎస్ టిటిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం భద్రు నాయక్ అధ్యక్షాతన పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతి డి దీక్షిత్ రెండవ బహుమతి ఎస్ పార్థు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్, టిఎస్ టిటిఫ్ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ చౌహాన్, సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షులు పరమేష్, సేవాలాల్ సేన నాయుకులు భద్రు నాయక్, కిషన్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు అనిత, సునీత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ అధ్యక్షుల పదవీకాలం పెంపుపై సాంబశివరావు హర్షం.

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–



రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల పదవీకాలం ఆరు నెలలు పొడిగించడంతో అయ్యవారిగూడెం పిఏసిఎస్ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తు హర్షం వ్యక్తం చేశారు. ప్రాథమిక సహకార సంఘాల కాల పరిమితి పూర్తి కావడంతో ప్రభుత్వ నిర్ణయంతో మరో ఆరు నెలలు పొడిగింపునకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేయడంతో తమ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమకు రైతులకు సేవ చేసే అవకాశం మరో ఆరు నెలలు ప్రభుత్వం పొడిగించినందుకు సంతోషంగా ఉందన్నారు.

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నాయకుల పరామర్శ

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):



పాలేరు నియోజకవర్గం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టి ఎం హెచ్ డి కూసుమంచి మండల అధ్యక్షులు చెరుకుపల్లి చిన్న భద్రయ్య తల్లి చెరుకుపల్లి చుక్కమ్మ శనివారం రోజున ప్రథమపదించారన్న విషయం తెలిసిన తెలిసిన వెంటనేవారి కుటుంబాన్ని తెలంగాణమాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ సందర్శించి సుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు.వారి కుమారులు భద్రయ్య వెంకన్న ఎర్రయ్య ఉప్పయ్య వీరయ్య లను నరసింహుల గూడెం వెళ్లి పరామర్శించి వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ టీ ఎంహెచి డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండా వెంకన్న మాదిగ ఖమ్మం నగర యువసేన అధ్యక్షులు సగ్గుర్తి వంశీ మాదిగ చెరుకుపల్లి కిరణ్ మాదిగ పల్లె పొంగ వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ 1984 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



1984 మార్చి కానిస్టేబుల్ ల బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.1984 మార్చి కానిస్టేబుల్ బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుని ఖమ్మం జిల్లాలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి వివిధ హోదాల్లో పదోన్నతులు పొంది పదవీ విరమణ చేసిన1984 బ్యాచ్ కానిస్టేబుల్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. గతంలో స్మృతులను నెమరు వేసుకుని ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలోఆజముతుల్లా, శ్రీనివాస రావు లక్ష్మయ్య ఎండి అహ్మద్ వీరాంజనేయులు రామారావు ఎస్ డి హుస్సేన్,అజీజు, శ్రీవారి రావు, అజీజ్ షరీఫ్,శ్రీహరి,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి సారధులు

### – టి.జీ.ఓ అధ్యక్షులు ఏలూరి

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

నేటి విద్యార్థులే రేపటి సారధులని, ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విద్యార్థులును కోరారు.ఆదివారం నాడు ఖమ్మం జిల్లా సైన్స్ మ్యూజియం లో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా విద్యారంగంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ట్రస్ట్ అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో టిజిఒ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ప్రభుత్వ పరీక్షా అసిస్టెంట్ కమిషనర్ జి.రమేష్, డిసిఇబి కార్యదర్శి నారాయణ, ఖమ్మం మండల విద్యాధికారి కెవిశైలజాలక్ష్మి, ఎన్జీఓ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలనికోరారు. కస్తూర్బా గాంధి బాలికల విభాగంలో ఖమ్మం రూరల్ పాఠశాల విద్యార్థినులు పి. కార్తీకరేణు ప్రథమ బహుమతి, సిహెచ్. కీర్తి ద్వితీయ బహుమతి గెల్చుకోగా, తృతీయ బహుమతి రఘునాథపాలెం విద్యార్థిని వి. తేజశ్రీ సాధించారు. జిల్లాపరిషత్, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జలగం నగర్ విద్యార్థిని పి. వెన్నెల ప్రథమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానం టివియం మధిర విద్యార్థి సి. హెచ్. సాయిగౌతమ్, తృతీయ బహుమతి బల్లేపల్లి విద్యార్థిని చందాభావన సాధించారు.





అట్టహాసంగా బహుమతి ప్రధానం

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్ష విజేతలకు బహుమతి ప్రధానం అట్టహాసంగా జరిగింది.విజేతలకు అతిధులు ప్రశంసా పత్రము, జ్ఞాపిక, చెక్కులు అందించి ఆశీర్వదించారు. ఉదయం పరీక్షను ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖర శర్మ ప్రారంభించగా కార్యక్రమంలో జగదీశ్వర్, శ్యాంసన్,రాయల రవికుమార్ సుబ్బారావు, పరిశరాంమోహన్ రావు, వీరభద్రరావు, భాస్కరాచారి, వెంకట్రామిరెడ్డి భాగస్వాములయ్యారు. పదవతరగతి విద్యార్థులకు మెలకువలనుసైకాలజిస్ట్ తాళ్ళూరి లక్ష్మి వివరించగా ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మిరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో ఘనంగా లింగమంతుల స్వామికి బోనాల వేడుకలు

### –ఆటపాటలతో సంప్రదాయ నృత్యాలతో మొక్కులు చెల్లించిన కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



కామేపల్లి మండలం పండితాపురంగా, బండిపాడు రాయి గూడెం గ్రామాల యాదవులంతా సమిష్టిగా ప్రతి ఇంటిలో బోనాలు వండుకొని ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో, ఆడ మగ వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ గ్రామ శివారులోని సీత బంధం వాగు దగ్గర ఉన్న లింగమంతుల స్వామి గుడి దగ్గర కు ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించారు. యాదవులు తమ బంధువులను స్నేహితులను పిలుచుకొని ప్రతి ఏటా నిర్వహించే ఈ పండుగ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొంత జ్వరం తో ఉన్నప్పటికీ, యాదవులను ఉత్సాహపరుస్తూ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దురాజ్ పల్లి లో జరిగే పెద్దగట్టు లింగ మంతుల జాతర ప్రారంభమయ్యే రోజు న ప్రతి ఏటా గంగమ్మని, లింగమంతుల స్వామికి మొక్కులు చెల్లించడం గ్రామంలో అనాదిగా, ఆనవాయితీగా వస్తుందని, ఈ సాంప్రదాయాన్ని తరతరాల నుండి నిర్వహించడం జరుగుతూ ఉం దని, మొక్కులు చెల్లించడం జరుగుతుందని, ప్రతి గ్రామం సస్యశ్యా మలంగా ఉండాలని, పల్లెలు పచ్చగా కళకళలాడాలని, జల సమృద్ధి మెండుగా ఉండాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా హాయిగా గడపాలని కోరుకుని మొక్కుతున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున జాతరను తలపిస్తుందని, ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నందుకు, గ్రామస్తులు ను అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా గంగమ్మకు, లింగమంతుల స్వామికి ఉమ్మడిగా గొర్రెపో తులు బలి ఇచ్చి మొక్కులు చెల్లించారు. 100 కుటుంబాలకు పైగా ఉన్న యాదవులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని హర్షం ప్రకటి ంచారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు, చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్, మొరిమేకల కోటయ్య తుప్పాతి రవికుమార్ , గ్రామ పెద్దలు బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, భూక్య నాగేంద్రబాబు, బండిపాడు మేకల మల్లికార్జు నరావు, కానబోయిన వెంకటనారాయణ అల్లిక బక్కయ్య, చింతల పెద్ద వెంకయ్య, కేతబోయిన రాంబాబు, అరి పిన్ని వెంకటేశ్వర్లు, సోమనబోయిన నాగేశ్వరరావు,చింతల చిన్న వెంకటేశ్వర్లు చింతల వెంకమ్మ, ఎర్రగడ్డ చంద్రయ్య ఎర్రగడ్డ గురవయ్య, కంప సాటి ఉపేందర్ అల్లిక ఉపేందర్ సత్తి చిట్టిబాబు, చిన్నబోయిన సత్యం చిన్నబోయిన వీరబాబు,, సత్తి సైదులు బరిగల లింగయ్య, చిన్నబోయిన కృష్ణ చిన్న బోయిన నాగేశ్వరరావు మేకల కృష్ణ కేతబోయిన లాలయ్య, కానబోయిన బిక్షం మరియు మహిళలు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతిభా పాటవ పరీక్షలో పాల్గొనాలి

సూర్యా ప్రతినిధి ఖమ్మం

ఆదివారం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్, ఖమ్మం వారి ఆధ్వర్యంలో జరిగిన 10వ, తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష 2025 సమావేశం లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు టిఎన్జీవో జిల్లా సెక్రటెరీ కొణిదెన శ్రీనివాస్ ,జిల్లా సెక్రటెరీ మోదుగు వేలాద్రి వైస్ ప్రెసిడెంట్ –1 యర్రా రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# ఫిబ్రవరి 18 ఖమ్మంలో మిర్చి రైతుల మహా ధర్నాను జయప్రదం చేయండి.. బొంతు

## -కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## -ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయలని..తాళ్ళపల్లి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



గత సంవ్సరంతో వున్న తాలుకాయ ధర ఈ ఏడాది ఎర్రకాయకు లేదని రైతులు అందోళ్ళనలో వున్నారని మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో మిర్చి కల్లాలు,మిర్చి తోటలో రైతులను కలుసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలోతెలంగాణ రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం మార్కెట్ అందుబాటులో వున్న ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మిర్చి బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , తాళ్ళపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.గత ఏడాది కి ఎప్పటికీ పోలిస్తే సగానికి సగం ధర పడిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పటంకాదు రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు.తొలిత ఫిబ్రవరి 17 ధర్నా నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం మార్కెట్ కి సెలవు దినాలు ప్రకటించిన కారణంగా ఫిబ్రవరి 18 మంగళవారం ఉదయం 9 గం,,లకు నిర్వహించే మహా ధర్నా రైతులు తరలిరావాలన్నారు. మిర్చి కింటాకు రూ 25000 ధర నిర్ణయించి ప్రభుత్వం నా ఫెడ్,మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు ఇరవై మూడు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. దేశం లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చి సాగు ఎక్కువ ఉందని అన్నారు,వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గిందని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స
ప్పందించడం లేదని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు చింత నిప్పు నరసింహారావు,యాసా వెంకటేశ్వరరావు, వీరభద్రం, సాంబయ్య, చెరుకు మల్లి పురుషోత్తం, శివ, భద్రయ్య, బాబు రైతులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయం

## -మేకల మల్లిబాబు యాదవ్.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పండితాపురం గ్రామంలో లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు నాయక్ యువజన నాయకుడు బాదవత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్ గారు పాల్గొని సేవాలాల్ మహారాజ్ గారి గురించి మాట్లాడుతూ మేరామా యాడీ అనుగ్రహం వల్ల సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయంగా ముఖ్యంగా బంజారాలకు చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు వారు చూపించినటువంటి ధర్మ మార్గం బంజారా ప్రజలు సేవలాల్ మహారాజ్ అనుసరించినటువంటి నీతి నియమాలు కట్టుబడి ఉండేవారని చెప్పడం జరిగింది బంజారా ప్రజలు పాటించవలసినటువంటి ఆహార నియమ నిబంధనలు మద్యం మాంసం కు దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది గోర్ బంజారా జాతి ఏక్ వాత్ ఏక్ జాత్ అనే మాటను వజ్రాయుధంగా భావించి గోర్ బంజారా ప్రజలందరూ పాటించాలని సేవాలాల్ మహారాజ్ ఎల్లప్పుడూ తాపత్రయపడేవారు పండ్లను పాలను ఆహారంగా భుజించేటటువంటి సేవాలాల్ మహారాజ్ ప్రజలకు తాను మార్గదర్శిగా ఉన్న ఎన్నో సంఘటనలను శ్రీ మేకల మల్లిబాబు యాదవ్ గారు చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నరసింహనాయక్ గారు తండా నాయకులు ధరావత్ లాకు, బానోతు బాసు భీముడు నాయక్ బాదవత్ హాట్య నాయక్ గుగులోత్ రుబ్యా నాయక్ ఉపాధ్యాయులు బోడా నాగు ,ముత్తయ్య సీతారాములు శాంతి ఉపేందర్ జగపతిబాబు , గూగులోత్ భవసింగ్, బాణోత్ మున్న, శ్రీను,నాగరాజు, భూక్యా చాంప్ల, బానోత్ రామా లక్ష్మి భూక్యా వీరన్న, నందా, శివాజి, రాము రమేష్ రవి,సురేష్,రఘు ,అంజలి,విజయ,అరుణ, లక్ష్మీ, నీల తదితర ప్రజలు పాల్గొన్నారు

# మధిర జీ. జె. సి స్వర్ణోత్సవాల సన్నాహ సమావేశం

## - మధిర గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర గవర్నమెంట్ జూనియర్ కళాశాల 1970 లో స్థాపించి 50 సంవత్సరాల పూర్తి ఐన సందర్భంగా 1970 వ సంవత్సరం నుండి 2025 వరకు మధిర జిజేసీలో చదువుకున్న అన్ని గ్రూపుల విద్యార్థినీ విద్యార్థులతో ఈ సంవత్సరం స్వర్ణోత్సవాలు జరపాలని తలంపుతో స్థానిక టి వి యం స్కూల్ నందు ఆదివారం సన్నాహ సమావేశం జరిగింది. ఈ సమావేశనికి 1970 మొదటి బ్యాచ్ కి చెందిన వారి నుండి కొన్ని బ్యాచ్ ల అప్పటి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో జరగబోయి జీ జె సి స్వర్ణోత్సవాలు ఎలా జరపాలి అనే విషయం పై చర్చించారు. ఈ సమావేశం మొదటి సమావేశం గా భావించి ఇంకా కొన్ని సమావేశలు జరిపి ఫైనల్ గా స్వర్ణోత్సవాల తేదీలు ఖరారు చేయాలని నిర్ణయించారు. ఈ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి జిజేసి మధిర స్వర్ణోత్సవాలు అనే పేరుతో వాట్సప్ గ్రూపు క్రియేట్ చేయడం జరిగింది. ఈ వాట్సఅప్ గ్రూపులో అందరూ జాయిన్ అవటానికి అవకాశం కల్పించారు. మధిర జిజేసి నందు చదివిన అన్ని బ్యాచ్ల విద్యార్థులు ఈ వాట్సఅప్ గ్రూపులో జాయిన్ అవ్వచ్చు అని తెలిపారు. 9035999765 కాల్ చేసి ఎలాంటి సందేహాలు ఉన్న తెలుసుకోవలసిందిగా కోరారు. తదుపరి ఈ స్వర్ణోత్సవాల సమావేశానికి సాధ్యమైనంతవరకు అన్ని బ్యాచుల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. అద్దంకి విప్లవ కుమార్, సుంకర సీతారాం, పల్లం ఏడుకొండలు,వెలివెల శ్రీధర్, కట్టా పూర్ణచందర్రావు, భువనగిరి పార్థసారథి, రంగశెట్టి కోటేశ్వరరావు మొండితోక జయకర్ మాధవరావు తిమ్మినేని రామారావు కరివేది వెంకటేశ్వరరావు చెరుపల్లి శ్రీనివాసరావు సుగ్గల శ్రీనివాసరావు మరియు ఇతర బ్యాచ్ల సభ్యులు పాల్గొన్నారు.

# పులిగుండాలలో అరుదైన పక్షులు

## -రాష్ట్రంలోనే మొదటిసారిగా కనిపించిన పక్షి

## - నిర్ధారించిన వైల్డ్ లైఫ్ ఎక్సుర్ట్స్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు అటవీ పర్యాటక ప్రాంతంలో అరుదైన పక్షులను గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా అరుదైన పక్షి జాతిని పులిగుండాల అటవీ ప్రాంతంలో కనిపించింది. పేరడజస్ ఫ్లై క్యాచర్, ఫుల్మ్ హైడెడ్ పరకీట్, శిక్రా వంటి అరుదైన పక్షులను పులిగుండాల అటవీ ప్రాంతంలో గుర్తించినట్లు వైల్డ్ లైఫ్ ఎక్సుర్ట్స్ నిర్ధారించారు. నేచర్ వాక్ లో భాగంగా పర్యటించిన వైల్డ్ లైఫ్ ఎక్స్పోర్ట్ పులిగుండాల పర్యాటక ప్రాంతంలోని అరుదైన పక్షి జాతులను గుర్తించి తమ కెమెరాల్లో స్పందించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ డివిజనల్ అధికారికి వి. మంజుల, ఎఫ్ ఆర్ వో జి. ఉమా, డిఆర్ఓ రాంసింగ్, సురేష్ కుమార్, ఎఫ్ఎస్ఓ కాలు, ఎఫ్ బి ఓ భరత్, అరుణ, ఉపేంద్రయ్య, ఆజాం అలీ, భీమ, ప్రసాద్ లింగం, మస్తాన్, బేస్ క్యాంప్ కృష్ణ, శివకృష్ణ, నవీన్, సుమన్, గోవిందు, సూరి, ఇతరుల పాల్గొన్నారు.

# ముస్లిం ధార్మిక సభ విజయవంతం

## -మధిర ముస్లిం సెంట్రల్ కమిటీ ఐక్య సంఘం

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**





మధిర లో ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నూరాని మస్జిద్ ముస్లిం కాలనీ మధిర ప్రాంగణంలో మధిర మండల ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధార్మిక సభ విజయవంతమైనది. ఇందులో రంజాన్ మాసం లో ఎలా గడిపి అల్లా అనుగ్రహాన్ని పొందాలి అనే అంశంపై ధార్మిక వక్తలు ముఖ్య అతిథులుగా హాజరైన హజ్రత్ ముఫ్తీ మొహమ్మద్ జలాలుద్దీన్ సాహెబ్ ఖాస్మి, హజరత్ మౌలానా మహమ్మద్ హిదాయత్ అలీ ఖాస్మీ మరియు తెలుగు ప్రసంగీకులుగా హజరత్ మౌలానా అబ్దుల్ రహీం సాహెబ్ ఖాస్మీ మహిళల కొరకు ప్రత్యేక వసతి సౌకర్యం ఏర్పాటు చేసి వారి కొరకు మౌలానా అబ్దుల్ రహీం సాహెబ్ గారి సతీమణి ప్రసంగించినారు. ఈ యొక్క ఇస్తేమా కార్యక్రమానికి మధిర పట్టణ మరియు మధిర మండల పరిసర గ్రామాల నుండి సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత మొనర్చినారు. ఈ ఇస్తేమా నిర్వాహకులు ఇస్తే మాకు హాజరైన సోదర సోదరీమణులకు భోజన వసతి ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్) ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మహమ్మద్ గౌసుద్దీన్, ట్రెజరర్ జనాబ్ షేక్ నాగుల్ మీరా మరియు మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్, ఉపాధ్యక్షులు జనాభా జమీర్ మరియు మజీద్ కమిటీ సభ్యులు జనాబ్ షేక్ రియాజ్, జనాబ్ షేక్ ఫిరోజ్, జనాబ్ సయ్యద్ సాదిఖ్, జనాబ్ షేక్ ఇబ్రహీం, మౌలానా షేక్ మొహమ్మద్ మొదలైన వారు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 17 ఫిబ్రవరి 2025

# సొసైటీ చైర్మన్ ల పదవీ కాలం ఆరు నెలలు వరకు పెంపు

## – మండల సొసైటీ చైర్మన్‌లు మంత్రి తుమ్మలకు శాలువాలతో ఘన సన్మానం





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 15 :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ చైర్మన్ ల పదవీ కాలం 6 నెలల వరకు పొడిగించారని , వాస్తవానికి చైర్మన్ ల పదవీ కాలం నేటితో ముగియనున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరలా తిరిగి చైర్మన్ లకు ఆరు నెలలపాటు పగ్గాలు అప్పగించినట్లు మంత్రి తుమ్మల తన నివాసగృహం గండుగులపల్లిలో తెలిపారు ఈ శుభ సందర్భంలో కల్లూరు తల్లాడ మండలాల చైర్మన్లు మంత్రి నివాస గృహం అయినటువంటి గండుగులపల్లి గ్రామానికి ఆదివారం ఉదయం వెళ్లి మంత్రి తుమ్మలకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం తెలంగాణ రాష్ట్ర సర్కారుకు మంత్రి తుమ్మలకు మండలాల చైర్మన్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్లు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, బోబోలు లక్ష్మణరావు, నర్వనేని పెద్ద అంజయ్య ,చావా వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు ,తుమ్మల అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో "విద్య వైద్య రంగాలకు" అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## –డాక్టర్ చీకటి భారవి,బొంతు రాంబాబు



**వైరా సూర్యమేజర్ న్యూస్:ఃు**

కేంద్ర బడ్జెట్ లో విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి,బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో ప్రతి నేల మూడవ ఆదివారం జరిగే వైద్య శిబిరం విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భారవి, రాంబాబు మాట్లాడుతూ కేంద్ర,, రాష్ట్ర బడ్జెట్లో ప్రజలకు అత్యంత భారం గా తయారైన విద్య, వైద్యం కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయింపులు పెంచాలి అని అన్నారు, ప్రజలు, ఉద్యోగులు పై పన్నులు వేసి వసూలు చేసే కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు పన్నులు తగ్గించి రాయితీలు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు, సాగు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, తయారీ రంగం, ఎగుమతులు ద్వారా సమిలిత అభివృద్ధి అంటునే బడ్జెట్లో వాటికి సరైన కేటాయింపులు లేవు అన్నారు, బడ్జెట్లో అప్పులు వడ్డీ కి ఇరవై శాతం వాటా ఉందని అన్నారు, నాణ్యమైన విద్య ఆరోగ్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో సానుకూల దృక్పథం తో నిధులు కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లులు మర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చింత నిప్పు చలపతిరావు,బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, మాది నేని రజినీ, అనుమోలు రామారావు , మల్లెంపాటి ప్రసాద్,హరి వెంకటేశ్వరరావు, కంభంపాటి సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైరా శాంతినగర్ కాలనీలో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

## –సేవాలాల్ స్ఫూర్తితో ఐక్యంగా గిరిజనులు ముందుకు సాగాలి

## –వైరా లో ప్రభుత్వం సేవలభూక్యా వీరభద్రం





**వైరాసూర్యమేజర్ న్యూస్:ం**

సేవలాల్ మహారాజ్ స్ఫూర్తితో ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. ఆదివారం సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు వైరా శాంతినగర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ గుడి వద్ద తండా వాసుల ఆహ్వానము మేరకు భూక్యా వీరభద్రం హాజరై సేవలాల్ మహా రాజ్ చిత్రపటం కు పూలమాలలు వేశారు. తండావాసులు అయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లా డుతూ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని భూక్యా వీరభద్రం కోరారు. వైరా కేంద్రంగా సేవాలాల్ మహారాజ్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులు కేటాయి ంచాలని అయిన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ ప్రజా సంఘాల నాయకులు కొంగర సుధాకర్ , శాంతినగర్ తండా నాయకులు వాంకుడోత్ భీక్యా నాయక్, బానోత్ వెంకటి ధీరావత్ వెంకట్, భానోత్ రాము నాయక్, తేజావత్ రాము, తేజవత్ సైదులు ధరావత్ రాంబాబు భూక్యా రమేష్ భానోత్ పీర్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతో ఏది పెట్టినా పరమాన్నమే...!



**రఘునాథపాలెం :సూర్యమేజర్ న్యూస్:ః**

జొన్న రొట్టె.... కొరివి పచ్చడి అంటే నాకు ఎంతో ఇష్టం... ప్రేమతో ఏది పెట్టినా అది పం˴మాన్నమే.... మీ ఆతి ధ్యం నాకు సంతోషా న్నిచ్చిందని.... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం పుటానితండాలో ఆదివారం జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన ఆయన వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జొన్నరొట్టెలు తింటూ కాసేపు అక్కడి నాయకులతో సరదాగా ముచ్చటించారు.

# రుక్కితండాలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

సేవాలాల్ సేన ఆధ్వ ర్యంలో భారతదేశ గిరి జన బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షుడు బానోత్ బాలకృష్ణ నాయక్ నిర్వహించారు.ఆదివారం రుక్కితండా గ్రామంలోకనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భోగ్–బండారో చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి దా రారా అంగరంగ వైభవంగా నిర్వహించిశ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువతులు ధాన్య నాయక్,భీముడు, బిచ్చు, దేవ్ సింగ్,నెహ్రూ, బాసు, బంగి, దినేష్, త్రేష్‌కుమార్, ఫుల్ చందర్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన

## –జర్నలిస్టుల ఐజేయు నాయకులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని పెరికసింగారం గ్రామం కు చెందిన పరతబోయిన రమేష్–కళ్యాణి నూతన వధువరులను ఐజేయూ నాయకులు ఆశీర్వ దించారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, గంజికుంట్ల వెంకన్న, అరుణకు మార్,కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు,బోయిన వేణు, సూరేపల్లి రామారావు, బీఆర్ఎస్ నాయకులు తెల్లగొర్ల లింగస్వామి, ఎలక్ట్రికల్ అసోసియేషన్ నాయకులు ఖాసింసాహెబ్, కుటుంబ సభ్యులు కుర్రి నాగరాజు,పుష్ప,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గౌడ్‌లు రాజ్యాంగ హక్కుల కోసం పోరాడాలి

## - -తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ గౌడుకుల పరిరక్షణ రాష్ట్ర నాయకుల పిలుపు





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**

తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ పరిరక్షణ కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు మండల స్థాయి ఏజెన్సీ గౌడుకులస్తుల ఆత్మీయ సమ్మేళన సదస్సు మండల పరిధిలోని ముకుందాపురం గ్రా మంలో ఆదివారం నాడు జరిగింది. ఈ సదస్సుకు అధ్యక్షు లుగా శ్రీరామ్ కోటయ్య, పబ్బు శ్రీను, ఆయిలు నారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ రాష్ట్ర కన్వీనర్ నరాటి వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, బంధం నాగయ్య, హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం 342 5 వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ గౌడ్ కులస్తులు ఆదివాసీలుగా నమోదయి ఉన్నారని,కానీ అధికారులు, పాలకులు కుమ్మక్కై ఏజెన్సీ గౌడ్లకు ఇవ్వాల్సినటువంటి ఆదివాసి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటం లేదని అన్నారు.అదే విధంగా కొంతమంది స్వార్థ పరులు ఏజెన్సీ గౌడులకు ఉన్నటువంటి సొసైటీ లను నిర్ధాక్షణంగా రద్దు చేయడం జరిగినదని, ఆనాటి నుండి ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులు జీవితాలు అంధకారంలోకి నెట్టబడ్డాయని, ఒకపక్క ఏజెన్సీ గౌడులను బీసీ జాబితాలో చేర్చి బీసీలకు అందే సంక్షేమ పథకాలు కూడా అందకుండా మరో పక్కా ఏజెన్సీ గౌడ్లు ఎస్టీలను ఎలాంటి సంక్షేమ పథకాలు అందనివ్వకుండా, ఏజెన్సీ గౌడు కులస్థుల జీవితా లతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. అసలు. ఏజెన్సీ గౌడుకుల స్థులు యస్టీలా. లేదా. బిసిలా అన్న విషయాన్ని అధికారు లు, పాల కులు ఎటు తెల్చకుండా గందర గొలం సృష్టిస్తున్నారని, అం దుకే ఏజె న్సీ గౌడుకులస్థుల ఉప్పొంగిన ఉద్యమస్పూర్తీతో హాజరై ఈ సదస్సును విజయవంతం చేశారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉద్యమస్పూర్తీ మన హక్కుల సాధన కై గమ్యం చేరేవరకు ఇదే చైతన్యంతో గమ్యాన్ని ముద్దాడలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ గౌడుకుల పరిరక్షణ కమిటి నాయకులు మొడెం. వెంకన్న, బసవ వెంకటేశ్వర్లు ఉమ్మాగాని సత్యం, రేసు ఏల్లయ్య, బత్తినిసాయన్న, బత్తిని రాంమూర్తీ, యాసారపు తిరుప్తి, ఇల్లందు,రొంపెడు, కొమ రారం, పొలారం, దర్మాపురం, కొల్లాపురం, గుండాల,ఆళ్లపల్లి, మర్కొడు ,బయ్యారం మండాలాల గౌడుపెద్దలు, ముఖ్యనాయకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హోటల్ తాటిపల్లి రెసిడెన్సీలో భారీ అగ్ని ప్రమాదం

**- రెసిడెన్సీ లో చెలరేగిన మంటలు**

**-తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**-మంటలు అదుపు చేసిన ఫైర్ సిబ్బంది**





**కొత్తగూడెం మున్సిపాలిటీ సూర్య (మేజర్ న్యూస్ )-**

తాటిపల్లి రెసిడెన్సీ హోటల్ లో ఆదివారం సాయంత్రం మూడు గంటల సమయంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘట నస్థలానికి చేరుకొని మంటలు అదుపు చేసారు. ఆహోటల్ లో సుమారు వందమందికి పైగా కస్టమర్లు ఉన్నారు. పోలీస్ , హోటల్ సిబ్బంది కలిసి వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు దానితో ప్రమాదం తప్పింది.

హోటల్ సిబ్బంది చెప్పిన వివరాలప్రకారం రూమ్ నెంబర్ 311లో ఉన్న కస్టమర్ మూడు రోజుల నుండి రూమ్ క్లీనింగ్ కి ఇవ్వట్లేదు ఏ సి నిరంతరంగా వాడటంవల్ల షాట్ సర్క్యూట్ అయిఉంటుందన్నారు.రూమ్ పూర్తిస్తాయి లో దగ్ధం అయింది ఫర్నిక్చర్, తలుపులు కిటికీలు బూడిదఅయ్యాయి.కొంతమరకు ఆస్తినష్టం జరిగింది.

# మంత్రి తుమ్మలను కలిసిన శైలో బంకర్ బాధితులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో సింగరేణి శైలో బంకర్ కాలుష్యానికి వ్యతిరేకంగా నీరసంగా చేపడుతున్న కాలనీవాసులు ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తమ నివాసంలో కలిశారు. శైలో బంకర్ విడుదల చేస్తున్న బొగ్గు నుసితో తమ కాలనీ పూర్తిగా కలుష్యం అయిపోయిందని, గత సంవత్సరం కాలంలో ఊపిరితిత్తులు శ్వాసకోశ వ్యాధులతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నామని మంత్రికి విన్నవించారు. తమను సింగరేణి కాలుష్యం బారి నుండి తప్పించి పునరావాసం కల్పించాలని మంత్రి తుమ్మలను కోరారు. స్పందించిన తుమ్మల పట్టభద్రుల ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సింగరేణి అధికారులతో చర్చించి వారి స్పందనను ముఖ్యమంత్రికి తెలిపి కాలనీవాసులకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కడారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకుర్తి ప్రభుదాసు, పాలకుర్తి మణి బాబు, కొత్త సాంబయ్య, కిష్టపాటి కోటిరెడ్డి, వాడపల్లి కోటేశ్వరరావు, కొండ నాగరత్నం, వాడపల్లి నాగమణి, పాలకుర్తి రాణి, వాడపల్లి అరుణ, ఉన్నారు.

# ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోని క్యాంప్ ఆఫీస్ లో ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు (ఎక్సైజ్ సీఐ), ప్రధాన కార్యదర్శి జంగయ్య (సీఐ), రాష్ట్ర కోఆర్డినేటర్ తురక మహేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# నిత్యావసరాలు అందజేత



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

గత రెండు రోజుల క్రితం మామకన్ను పంచాయతీ పరిధిలోని బాటన్న నగర్ లో గిరిజనులకు జీవనాధారం నివసించే పూరిల్లు దగ్ధమై నిరాశ్రయులు కావడంతో విషయం తెలుసుకున్న ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది నెలకు సరిపడా నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మార్కెట్ సిబ్బంది తెలిపారు. నిత్యావసర సరుకులు, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు ఇతర వస్తువులు అందజేసి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఉన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

తెలంగాణా దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మ అధ్యక్షతన శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని ఆదివారం తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలతో హారతి ఇచ్చి కొబ్బరి కాయలు కొట్టారు.అనంతరం సద్భావన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ,సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గుద్దష్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. బంజరుల ఆరాధ్య దైవం అతను అహింస, ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికి ,జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, మానవాళికి సన్మార్గాన్ని నేర్పిన మహానీయుడు, శ్రీ సంత్ సేవాలాల్ మార్గం ఆచరణీయం, అహింస మార్గాన్ని బోధించి, బ్రిటిష్ వాళ్లపై తిరుగుబావుట ఎగరవేసిన మహనీయుడన్నారు. జాతి ప్రయోజనాల కోసం అహర్నిశలు పనిచేసిన, సేవాలాల్ అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్య క్రమంలో కాటి నాగేశ్వరావు, సువన్, మంగీలాల్ , కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుందాం





సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

### అధికారికంగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండలంలోని పడమట నరసాపురం గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో మండల అధికారులు,సంత్ సేవాలాల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు,ప్రజలు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి బంజారా పాటలకు నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యేను ఆలయం వద్దకు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో బంజారా పూజారులు,సాధులు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఏర్పాటుచేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేసారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు.తమ జాతులు హింస,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని,బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని కొనియాడారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు.సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. బంజారా పూజారులు, సాధువులు నేటి యువతకు సేవాలాల్ మహారాజ్ ఆశయాలను త్యాగాలను తెలపాలని సూచించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక పండుగగా గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల తహసీల్దార్ స్వాతి బిందు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, సిపిఎం పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి భూక్యా వీరభద్రం, ఏపీఎం సత్యనారాయణ రాజు, ఏపిఓ రవి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, భద్రాద్రి జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, వేల్పుల నరసింహారావు, లేళ్ల గోపాల్ రెడ్డి, ధరవత్ రాంబాబు, లచ్చు నాయక్, నవీన్ రాథోడ్, వెంకట్రాం, పలు శాఖల అధికారులు,సేవాలాల్ ఆలయ కమిటీ సభ్యులు, బంజారా సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె









కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో షేక్ జలాలుద్దీన్ బీష్జాన్ దంపతుల కుమారుడి పంచకట్టు వేడుక, కుమార్తె నూతన వస్త్రాలంకరణవేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నారులను దీవించారు. అనంతరం నారాయణపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న కట్టమైసమ్మ అమ్మవారి జాతర ఆఖరి రోజు సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కాగా ఈ అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొనడం జరిగింది. అదే గ్రామంలో జ్ఞానాల వెంకటేశ్వరరావు మనవడు మనవరాలి నూతన వస్త్రాలంకరణ వేడుక ఇటీవల జరిగిన నేపథ్యంలో ఆయన అందుబాటులో లేకపోవడం వల్ల ఆదివారం వారి కుటుంబాన్ని సందర్శించి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మాలలకు జరిగిన అన్యాయంపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ అసెంబ్లీలో రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా మాలలకు జరిగిన అన్యాయంపై మాలలందరూ తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు బడుగు శంకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాల వర్గీకరణ న్యాయబద్ధంగా లేదన్నారు. షమీం అక్తర్ సేకరించిన షెడ్యూల్ కులాల జనాభాను లిస్ట్ అవుట్ చేసి ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ రాజకీయ ఆధిపత్యాలతో కులాల మధ్య జగడం పెడుతున్నాయని రాబోయే రోజుల్లో మాలలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాసరి రామారావు, మండల నాయకులు బేతి నాగబాబు, రాయి రాజా, అల్లి నరేష్, బేతి వంశీకృష్ణ, ఎలమందల శేఖర్, బడుగు కిషోర్, కొండ వంశీ, బడుగు ప్రదీప్, నందమూరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని స్టేషన్ బేతంపుడి గ్రామం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో కీర్తి ధ్వజ స్థంభ ప్రతిష్ఠా మహెూత్సవ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని అర్చకులచే ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆ ఆంజనేయ స్వామి దయతో గ్రామంలో అందరు శుభిష్టంగా ఉండాలని, పాడిపంటలు మంచిగా పండాలన్నారు. ఆయన్ని ఆలయ కమిటీ వాళ్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి రైల్వేస్టేషన్ గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న వేడుకకు హాజరైన కాంగ్రెస్ నేత లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని యల్లంకి గార్డెన్‌లో బల్ల ప్రేమ్ సాయి నందినిల కుమార్తెలు యశస్వినిశ్రీ, యశస్వితశ్రీల అన్నప్రాసన్న వేడుకను ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి,వారి అతిధ్యం స్వికరించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకురి మధు సుధనరావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,బల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** మండలపరిధిలో గల వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు మిర్చి కొనుగొలు కేంద్రం సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు పాల్గొంటారని ఆయన తెలిపారు. మండలపరిదిలో గల వ్యసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, మిర్చి రైతులు, కొనుగోలు దారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, పార్టీ అనుబంధ సంఘులు, ఎస్సీ సెల్, ఎస్‌టి సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** జెకేసిఆర్ క్లబ్లో ఆదివారం ఇల్లందు మండల సీనియర్ నాయకులు ఆముదాల ప్రసాద్ మేనకోడలు స్వప్న వివాహ పరిశుద్ధ ప్రధానం రిసెప్షన్ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పట్టణ సీనియర్ నాయకులు చిల్లా శ్రీనివాస్ బోళ్ళ సూర్యం, మడుగు సాంబమూర్తి,పడి దలనవీన్, డ్రైవర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్



**జూలూరు పాడు, సూర్య(మేజర్‌న్యూస్) -** కాకర్ల మాజీ ఎంపీటీసీ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి సతీష్ కుమార్ మండలంలోని పడమట నర్సాపురం గ్రామానికి చెందిన సోబ్బన్ని శ్రీనివాసరావు రేణుక ల కుమారుని వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్నారు.నూతన వధూవరులు వెంకటేష్ నాగేశ్వరి లకు వివాహ శు భాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండలం యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిడుగు రాఘవ, సోబ్బన్ని లాలయ్య, సోబ్బని కోటేశ్వరరావు, పాతర్లపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్)-** మండల పరిధిలోని గానుగపాడు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి జూలూరు పాడు మండలంలోని పడమట నరసాపురం గ్రామానికి చెందిన కట్రం నరసింహారావు, ఎనుగంటి మురళి ఇద్దరు ద్విచక్ర వాహనంపై చంద్రుగొండలో ఒక శుభకార్యంలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో గానుగపాడు వద్ద ద్విచక్ర వాహన ఆదుపుతప్పి పడిపోయింది.ఈ ప్రమాదంలో మురళీకి గాయాలయ్యాయి క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## పాల్వంచ ఇందిరా కాలనిలో అగ్నిప్రమాదం

### మంటలు అర్పిన అగ్నిమాపక సిబ్బంది





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని ఇంద్ర కాలనీకి చెందిన గుర్రం బిబీ ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి మంటలు చెలరేగాయి.దీన్ని గమనించిన బాల శీను అనే వ్యక్తి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. సుమారు రూ 20 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తుంది.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, కే సూర్యం

### కొత్తగూడెంలో కార్మిక ప్రదర్శన




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కొత్తగూడెం ఉర్దూ భవన్లో ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు రైల్వే స్టేషన్ నుండి ఉర్దూగర్ వరకు కార్మిక, కళాకారుల ప్రదర్శన, చాలా ఉత్సాహంగా జరిగింది. యూనియన్ జెండాను ఆర్ మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రారంభ ఉపన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, పాల్గొని మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక పాలన జరుగుతుందన్నారు. కేంద్రం పేరుతో రాష్ట్రం పేరుతో కేంద్ర స్కీములో పనిచేస్తున్న ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు రిటైర్డ్ బెనిఫిట్ కార్మికులకు ఇవ్వడం లేదని ఈ బడ్జెట్లో ఆ ప్రాధాన్యత లేదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజలు కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఇయాల ప్రజలు కార్మికులు ఈ దేశంలో సుఖ సంతోషాలతో లేరని వారి సమస్యలు ఎడల ప్రభుత్వాలు పట్టించుకున్నటువంటి పాపన పోవడం లేదన్నారు.కే సూర్యం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాను పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉచితాలు ఇవ్వొద్దు అనటం తగదు అన్నారు. ఇవాళ కూలి వాళ్లు దొరకడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా రైతు కూలీ కార్మికులకు చట్టాలు చేయకుండా వేతన ఫిక్స్ చేయకుండా న్యాయమూర్తులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. ఇవాళ కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారి పోతున్న వారి మీద సుప్రీంకోర్టు ఉదా సీదాగా ఉండడం సరికాదన్నారు సుమోటోగా కేసు తీసుకుని బ్యాంకులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మికులకు ఎనిమిది గంటలు పని లేకుండా సమ్మె హక్కు లేకుండా చేయడం సరికాదన్నారు. కార్మికులకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకనగుణంగా రూ 26వేలు ఇవ్వవలసి ఉండగా నామమాత్ర వేతనాలతో ఇలా కార్మికులను అర్ధాకలితో అలమటిస్తుంటే, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ మహాసభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, గడిపల్లి కృష్ణా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేయటం సరికాదు అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు బ్రిటిష్ ప్రభుత్వంలో కొట్లాడి సాధించుకున్నారని ఇప్పుడు కాలరాయడం సరైనది కాదని వారన్నారు. మహాసభలో అరుణోదయ కళాకారుల ఆటపాట మహాసభకు వచ్చిన కార్మికులను అలరింపజేశాయన్నారు. మహాసభ ప్రారంభానికి అధ్యక్షులు సంతాప తీర్మాన్నని ప్రవేశపెట్టగా కార్మికులు రెండు నిమిషాలు మావునంపాటించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు జిల్లా ఉపాధ్యక్షులు,రమేష్, కోశాధికారి సతీష్,చంద్రశేఖర్, రాజశేఖర్ పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు శేషయ్య వేల్పుల రమేష్, గురునాథం, కోరం శాంతయ్య జరుపుల సుందర్, మల్సూర్, సిద్దు, రాజేందర్, కుమార్, భారతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సిఓఈ సెట్ విజయవంతం



**భద్రాచలంఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన గిరిజన గురుకులాల సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉభయ ఖమ్మం జిల్లా పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 395 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 375 మంది పరీక్షలు రాశారని, 20 మంది గైర్హాజరయ్యారని సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష చీఫ్ సూపరిడెంట్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి తెలిపారు.మొత్తం 14 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహించారు. గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, రీజనల్ అబ్జర్వర్ కే.నాగార్జున రావు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాల అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సెంటర్ అబ్జర్వర్ గా బి. కృష్ణ వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

## కొండంగులబోడు దేవాలయంలో గోడపత్రికల ఆవిష్కరణ

**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని మద్రాస్ తండా గ్రామపంచాయతీ కొండంగులబోడు గ్రామంలో వెలిసిన కొత్తకొండ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత దేవాలయ మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికలను ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్ ఆదివారం ఆవిష్కరించారు.ఈ నెల 26న జరిగే మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కెలోత్ శంకర్, జరుపుల దసరా నాయక్, జరుపుల లచ్చు నాయక్, జరుపుల వీరసింగ్ నాయక్, జరుపుల వీరన్న నాయక్, జరుపుల బాలాజీ, కెలుతూ వీరన్న, జరుపుల అశోక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రాజేష్‌కు ప్రతిభా పురస్కారం..



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణానికి చెందిన కవి, చిత్రకారుడు భూక్యా రాజేష్ ను అనంతపురం సేవా ఘడ్, సేవా లాల్ మహారాజ్ జయంతోత్సవాలలో "ప్రతిభా పురస్కారం"తో సన్మానించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అనంతపురం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాస్ట్రో డా గజల్ శ్రీనివాస్, సేవాలాల్ ఆశ్రమ ట్రస్ట్ అధ్యక్షులు కె. జగన్నాథరావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్లాల్ చేతుల మీదుగా రాజేష్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు.గేయ రచన, గజల్ రచన, చిత్రలేఖనం, భాష, సంస్కృతి సాహిత్య రంగాలలో రాజేష్ చేస్తున్న కృషికి గాను ఈ పురస్కారం అందజేశారు.రాజేష్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కవులు, కళాకారులు, పురః ప్రముఖులు అభినందించారు.

# డ్రైనేజ్ సమస్యలపై యుగంధర్‌కి వినతి





**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్డు పులిపాటి నగర్ - 1 నుండి సాయి నగర్ వరకు ఈ మధ్యకాలంలో 25 లక్షలు పెట్టి సీసీ రోడ్డు వేసినందుకు మంత్రి తుమ్మలకు కి 200 కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఈ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య ఉందని దాని నుండి వచ్చే దుర్వాసన వస్తుందని ఆ ప్రాంతంలో నివసించే 200 కుటుంబాల భరించలేకపోతున్నాయని , పక్కనే ఉన్న హాస్టల్ పిల్లలు కూడా ఇబ్బందులు పడుతున్న విషయం విన్నవించగా వెంటనే స్పందించి సుమారుగా 15 లక్షలు విలువతో కూడిన మోడ్రన్ డ్రైనేజ్ నిర్మించడానికి శంకుస్థాపన చేస్తానని మాట ఇచ్చి వివరణ కోసం వారి కుమారుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పంపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

ఈ సందర్భంగా వారిని పూల బొకేతో ఆహ్వానించి సన్మానించి ఆ ప్రాంతములో నెలకున్న సమస్యలను వివరించి చూపించి వినతి పత్రాన్ని అందించారు .

# సుభాబుల్ జమాయిల్ ధర ను స్థిరకరించండి అఖిలపక్షం డిమాండ్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

సుభాబుల్ జమాయిల్ ధరల ను స్థిరకరించాలని అఖిలపక్ష రైతు సంఘా ల నాయకులు డిమాండ్ చేశారు అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం ఆదివారం ఖమ్మం సిపిఐ కార్యాలయం లో జరిగింది సమావేశంలో పాల్గొన్న రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతుల వద్దనుంచి సుభాబుల్ జమాయిల్ కొనుగోలు విషయం లో సిండికేట్ గా మారి రైతులను తీవ్రంగా నష్టపరస్తున్నారని ఆరోపించారు. అటవీ. ప్రభుత్వం వద్దనుంచి టన్ను 17000 లకు కొనుగోలు చేస్తున్నారని ఇతర దేశాలనుంచి రు 18000 లకు దిగుమతి చేసుకుంటున్నారని రైతుల వద్దనుంచి కేవలం రు 10500లకు మాత్రమే కొనుగోలు చేస్తున్న రని తెలిపారు. ఇప్పుడు ఇంకో 300 తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు కంపినిలూ సిండికేట్ గా మారి దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపిం చారు ప్రభుత్వం సుభాబుల్ జమాయిల్ ధరల తగ్గింపు పై తగు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆందోళన తప్పదని హెచ్చరించారు ఈ సమావేశం లో రైతు సంఘాల నాయకులు భాగం హేమంత రావు దొండపాటీ రమేష్ కొండపర్తి గోవిందరావు అడపా రామకోటయ్య సామినేని హరిప్రసాద్ మలీదు నాగేశ్వరావు చావా కిరణ్ వేముల పల్లి సుధీర్ వట్టికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 19వ తేదీన సమావేశమై కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించారు.

# ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించి ప్రజల 70 ఏళ్ల కలను నిజం చేసిన మహానేత కేసీఆర్ అని ఆయన కొనియాడారు.పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది బంగారుమ యం అయ్యిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు అందరూ కూడా దండుగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగ అని ఆచరణలో నిరూపించిన మహనీయులు కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు వివరించారు .గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలవ్వ కుండా మహత్తరమైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి రికార్డు సమయంలో పూర్తి గావించి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర ప్రస్తుతించారు.కేసీఆర్ పెద్ద సంఖ్యలో గురుకులాలను నెలకొల్పి అన్ని వర్గాల వారికి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యతో పాటు పోషకాహారాన్ని అందించారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ అభివృద్ధి ప్రధాత, తెలంగాణ జాతిపిత జన్మదినం సందర్భంగా సోమవారం (రేపు, 17వతేదీ)మనమందరం పెద్ద సంఖ్యలో మొక్కలు నాటుదామని బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి



**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

వైరా మాజీ ఎమ్మెల్యే, తెలం గాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ బాణో త్ చంద్రావతి ఆదివా రం ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి ఫౌండర్ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించి, సంక్షేమ పథకాల కొనసాగింపులో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు విధానాలు, రైతు రుణమాఫీ, రైతుబంధు లాంటి కీలక పథకాలను అమలు చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాజాగా కులగణన పేరుతో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా బీసీలను మరో మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతుందని కవిత అన్నారు. ఈ సందర్భంగా డా బాణోత్ చంద్రావతి ఎమ్మెల్సీ కవితకు అభినందనలు తెలిపారు.

# సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ

## - ఒక విద్యార్థికి గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలం కుప్పెన కుంట్ల గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన గొడవ పోలీస్ స్టేషన్ కు చేరింది. శనివారం రాత్రి సీనియర్, జూనియర్ ఇంటర్ విద్యార్థులు టీవీలో సినిమాలను చూస్తున్న సమయంలో సినిమాల సెలక్షన్ ఛానల్ మార్చే విషయంలో విద్యార్థుల మధ్య వివాదం ఘర్షణకు దారి తీసింది. జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థిలకి మధ్య జరిగిన ఘర్షణలో సీనియర్ విద్యార్థిలు జూనియర్ విద్యార్థి పై దాడి చేయడంతో సదరు జూనియర్ విద్యార్థికి గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం హాస్టల్ సిబ్బంది ఉపాధ్యాయులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థికి చికిత్స అందించారు. ఈ ఘటనపై భాధిత విద్యార్థి ఫిర్యాదుతో ఐదుగురు విద్యార్థులపై విఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణ నారాయణ సంస్థల జిమ్ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధాశ్రమం , అనాదాశ్రమంలో పండ్లు , అన్నదానం






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ తెలంగాణ నారాయణ సంస్థలు జీఎం శ్రీ గోపాల్ రెడ్డి సార్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు , అనాథ పిల్లలకు హృదయపూర్వకంగా పండ్లు , ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఖమ్మం షిర్డీ సాయి సీనియర్ సిటిజన్స్ ఆశ్రమం , మెఫీ అనాథ శరణాలయంలో ఒకేరోజు ఈ కార్యక్రమం జరిగింది . విలువైన ఉనికిని కలిగి ఉన్న ఈ గొప్ప చొరవకు ఏ జిమ్ రామ్‌కిసర్ నాయకత్వం వహించారు . ఆర్ ఐ క్రాంతి ప్రత్యేక నాయకత్వం వహించగా ప్రిన్సిపాల్స్ రేఖ , అమల , శ్రీ రామ్ మూర్తి పాల్గొన్నారు . సాంఘిక సంక్షేమం పట్ల సంస్థ యొక్క నిబద్ధతలో భాగంగా , బృందం వృద్ధులు మరియు పిల్లలతో వ్యక్తిగతంగా సంభాషించారు . దయ మరియు మద్దతును వ్యాప్తి చేయడం , కరుణ మరియు సమాజ సేవ యొక్క స్ఫూర్తిని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు . ఈ సందర్భంగా ఏజిమ్ రాంకీ సార్ మాట్లాడుతూ సమాజానికి తిరిగి ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు . సిబ్బంది అటువంటి అర్థవంతమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లు మరియు అధ్యాపకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు . తెలంగాణ నారాయణ సంస్థలు తమ సామాజిక బాధ్యత సంప్రదాయాన్ని కొనసాగిస్తూ , అవసరమైన వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నాయి అనడానికి ఇది ఒక గొప్ప నిదర్శనం అని పేర్కొన్నారు .

# కొనసాగుతున్న సోలార్ వెలుగుల సర్వేను పరిశీలించిన

## -విద్యుత్ ఏఈ కె.రామారావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉచిత విద్యుత్ ను అందించేందుకు నిర్వహిస్తున్న సోలార్ సర్వే శర వేగంగా కొనసాగుతుంది. మండలం లోని చెరువుమాధారం గ్రామంలో ను సోలార్ మోడల్ విలేజ్ ను ఎంపిక చేశారు.జిల్లా విద్యుత్ సంస్థ అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో సర్వే చేపట్టారు.ఆదివారం సర్వే ను నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కె.రామారావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... సోలార్ విద్యుత్ వెలుగులను ఉచితంగా అందించేందుకు గ్రామాన్ని మోడల్ గా ఎంపిక చేశారని తెలిపారు. ప్రతీ ఇంటి సోలార్ పలకలు ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న 1536 గృహాలు,696 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రత్యేక బృందాల ద్వారా ఇంటింటా సర్వే ను చేసినట్లు తెలిపారు.సర్వే దాదాపు పూర్తైనట్లేనని పేర్కొన్నారు.సోలార్ విద్యుత్ వలన ఉచిత విద్యుత్ తో పాటు ఆదాయం పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.